నెల్లికుదురు: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు శనివారం మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. తొర్రూరు, కురవి, గార్ల, నర్సింహులపేట, దంతాలపల్లి, పెద్దవంగర, డోర్నకల్, బయ్యారం, నెల్లికుదురు, కేసముద్రం, చిన్నగూడూరు, కొత్తగూడ మండలాల్లోని విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరు ఫిబ్రవరి 3న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు పొందిన విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలు శాస్త్రీయంగా ఆలోచిస్తూ తార్కిక, వివేచన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. మూఢ నమ్మకాలను నమ్మొద్దని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై అభిరుచి, ఆసక్తి, ఇష్టాన్ని కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి చదువుల్లో ఉన్నతంగా రాణించాలని, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఈ చెకుముకి పోటీలు దోహదపడుతాయని పేర్కొన్నారు.

మరిపెడ: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కురవి, జనవరి 27: మండలంలోని ఎలుకచెట్టు తండా గ్రామ పంచాయతీ పరిధి మేగ్యా తండాకు చెందిన బానోత్ చియా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, శనివారం బాధిత కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించారు. చియా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట లునావత్ వీరన్న, గుగులోత్ ఫకీరా, గుగులోత్ రవినాయక్, లకుపతి, వెంకన్న, బానోత్ వాసు, గుగులోత్ వెంకటేశ్, బానోత్ కుమార్, లునావత్ భావ్‌సింగ్, కార్యకర్తలు ఉన్నారు.

మరిపెడ బాధిత కుటుంబానికి..

మరిపెడ: మండలంలోని ఎల్లంపేట గ్రామంలో శనివారం అనారోగ్యంతో మృతిచెందిన గండి ఎల్లమ్మ భౌతికకాయంపై డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ నాయకుడు ఆయూబ్ పాషా ఉన్నారు.

4 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పటిక పట్టివేత

డోర్నకల్, జనవరి 27: అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం, పటికను డోర్నకల్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. గొల్లచర్ల క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా నంబర్ లేని ఆటోను ఆపి తనిఖీ చేశారు. అందులో 4 క్వింటాళ్ల నల్లబెల్లం, 50 కిలోల పటికను గుర్తించారు. వాటిని తరలిస్తున్న తెల్లబండ తండాకు చెందిన గుగులోత్ నగేశ్, బోరింగ్ తండాకు చెందిన వాంకుడోత్ మోహన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నల్లబెల్లం, పటికను సప్లయ్ చేసిన కురవి మండలం లింగ్యా తండాకు చెందిన వెంకటేశ్ పరారీలో ఉన్నారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.36 వేలు ఉంటుందని, ముగ్గురిపై కేసు నమోదు చేసి, ఆటో, నల్లబెల్లం, పట్టికను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacist, Typist, Personal Assistant, MEP Manager, PRO (MBA Marketing), with Hospital Experience Qualified. Cont: 7337313271, 9949499959.
NTW-00

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424

కావలెను

★Srinivasa Pinnacle Hospital లో పని చేయుటకు Duty Doctors, Nursing Staff, B-Pharmacy మరియు Degree చేసిన వారు కావలెను. Resume తీసుకొని సోమవారం 29th Jan, 12pmకి రాగలరు.
NTW-00

REAL ESTATE

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1-డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫ్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME

★I, MOHAMMED YASMEEN (New Name), previously YASMIN (Old Name), W/o. MOHAMMED SALAUDDIN AYUB KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

CHANGE OF NAME

★I, MOHAMMED SALAUDDIN AYUB KHAN (New Name), previously SALAUDDIN AYUB KHAN (Old Name), S/o. MOHAMMED ABDUL RAHEEM KHAN, R/o. H.No. 1-418/2, Indira Nagar, Narsampet, Warangal Dist.- 506132, T.S., for all purpose.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- అవుతాపురం, రాజమాన్‌సింగ్, కాన్వాయిగూడెం నూతన జీపీల ప్రారంభోత్సవం

పెద్దవంగర : కాన్వాయిగూడెంలో నూతన జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర, జనవరి 27: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అవుతాపురం, రాజమాన్‌సింగ్ తండా, కాన్వాయిగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. దేశానికి పట్టుగొమ్మలు గ్రామాలని, వాటిని అభివృద్ధి చేసుకొనే బాధ్యత మనందరిపై ఉన్నదని, రాష్ట్రాన్ని నడిపించడంలో గ్రామ పంచాయతీల పాత్ర ఎంతో కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను లబ్ధిదారులకు అందేవిధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు గ్యారెంటీలు అమలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని గ్యారెంటీలను సైతం అమలు చేసి మాట నిలబెట్టుకుంటామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అన్నివిధాలా కట్టుబడి ఉంటామని, గ్రామాల్లోని ప్రజలకు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవ వచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ జ్యోతిర్మయి, సర్పంచులు మంజుల, పటేల్‌నాయక్, కరుణ, ఎంపీటీసీలు కల్పనా యాదవ్, విజయ, అనురాధ, వార్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి

తొర్రూరు: గ్రామాల్లో ప్రజల అవసరాలకు తగినట్టు మౌలిక వసతులను కల్పిస్తూ సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని ఫత్తేపురం, మడిపల్లి గ్రామాల్లో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేసుకొనే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికా ప్రకారం పని చేస్తానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, జిల్లా పరిషత్ సీతమ్మ రమాదేవి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచులు సోమనర్సమ్మ, అంజలి, పార్టీ మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

కురవి, జనవరి 27: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని డీఈవో రామారావు ఆదేశించారు. మండలంలోని బలపాల ఉన్నత పాఠశాలను శనివారం సాయంత్రం అకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎం నర్సింహారెడ్డి, బీవీబీ ప్రసాద్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న డీఈవో

ఉక్కు పరిశ్రమ హామీ నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

బయ్యారం, జనవరి 27: బయ్యారం ఉక్కు పరిశ్రమ హామీ కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లాకవత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వీబీటీ ఫంక్షన్ హాల్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని నిరుద్యోగ యువత బయ్యారం ఉక్కు పరిశ్రమ కోసం ఆశగా ఎదురు చూస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అపారమైన ఇనుప ఖనిజంతో పాటు అన్ని వనరులు ఉన్నాయన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం జరిగిందని, కేంద్రం నెరవేర్చాలని, లేకుంటే ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. గార్ల, బయ్యారం రైతులకు సాగు నీరందించే పెద్దచెరువును రిజర్వాయర్‌గా మార్చాలని, ఈ విశయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ ఎక్ మంత్ర రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మంగీలాల్‌నాయక్, భీమానాయక్, వాసునాయక్ పాల్గొన్నారు.

పేదల హక్కుల కోసం నిరంతర పోరాటం

డోర్నకల్, జనవరి 27: పేదల హక్కుల కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తున్నదని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించేందుకు కార్యకర్తలు చురుగ్గా పని చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో ప్రజలు ఆకలి, అనారోగ్యం, అధిక ధరలు, ఉపాధి లేకుండా బాధపడుతుంటే మత రాజకీయాలతో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటాలతో ప్రయత్నాలు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, తురక రమేశ్, నాగేశ్వర రావు, ప్రభేశ్, స్వామి వెంకన్న పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కురవి(సీరోలు), జనవరి 27 : న్యాయవ్యవస్థలోని చట్టాలను సమగ్రంగా అర్థం చేసుకుని వినియోగించుకోవాలని జిల్లా న్యాయసేనాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ సూచించారు. సీరోలు మండలంలోని ఏకలవ్య స్కూల్‌లో శనివారం న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. బాలికలు లైంగిక వేదింపులను ఎలా ఎదుర్కోవాలో చెప్పారు. జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, గవర్నమెంట్ ప్లీడర్ వెంకటయ్య, ప్రిన్సిపాల్ చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సీరోలు ఎస్సై విజయ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

తొర్రూరు: మాట్లాడుతున్న జడ్జి సరిత

తొర్రూరు: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ సరిత అన్నారు. శనివారం న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడా రు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కే వీరన్న, సీఐ వై సత్యనారాయణ, రిటైనర్ లాయర్ గణపురం రామకృష్ణ పాల్గొన్నారు.

స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

జడ్పీఎస్ఎస్‌లో స్వయం పాలన

కేసముద్రం, జనవరి 27: మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈవోగా బానోత్ సంపత్, హెచ్‌ఎంగా తస్లీమా వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు యాదగిరి, చందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ భూములకు హక్కుపత్రాలివ్వాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న శ్రీనివాస్

ఇనుగుర్తి, జనవరి 27: మండలంలోని చిన్ననాగారంలో తాము సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు హక్కుపత్రాలివ్వాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. సర్వే నంబర్ 130లో గల సాగుభూమిని 50ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడది రికార్డుల్లో అటవీ భూమిగా చూపిస్తుందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించి అధికారులతో సర్వే చేయించి తమకు పట్టాలు ఇప్పించాలని కోరినట్లు తెలిపాడు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని చిన్ననాగారం సర్పంచ్ జయపాల్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశాడు. గ్రామాభివృద్ధి పనులకు సంబంధించి రూ.34లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, విడుదల చేయించాలని కోరాడు.

మిర్చి జీరో దందాను అరికట్టాలి

కేసముద్రం, జనవరి 27 : మిర్చి జీరో దందాను అరికట్టి మార్కెట్ ఆదాయాన్ని పెంచాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజుల నుంచి ట్రేడింగ్ కంపెనీల వద్ద మిర్చి కొనుగోళ్లు చేపడుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి బైఠాయింపు

కొత్తగూడ, జనవరి 27 : ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు బైఠాయించిన ఘటన మండలంలోని వేలుబెల్లిలో శనివారం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. వేలుబెల్లికి చెందిన ఈక అశ్విని అదే గ్రామానికి చెందిన జల్లెల ప్రశాంత్‌తో మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుందామనే సరికి నిరాకరించాడు. శనివారం ప్రియుడి ఇంటికి అశ్విని వెళ్లగా, ఎవరూ లేకపోవడంతో ఇంటి ఎదుట బైఠాయించి నిరసన తెలిపింది. విషయం తెలుసుకున్న ఎస్సై చేరుకొని బాధితురాలితో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే అతడిపై కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ప్రశాంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇంటి పన్నులు స్వాహా చేసిన కార్యదర్శి!

వెంకట్యాతండా సర్పంచ్ సూర్యనాయక్ ఆరోపణ

మరిపెడ, జనవరి 27: మండలంలోని వెంకట్యాతండా గ్రామ పంచాయతీ ఖాతాల్లో మూడేళ్లుగా వసూలు చేసిన ఇంటి పన్నులను జమ చేయకుండా పంచాయతీ కార్యదర్శి రాధిక స్వాహా చేశారని స్థానిక సర్పంచ్ గుగులోత్ సూర్యానాయక్ ఒక ప్రకటనలో శనివారం ఆరోపించారు. 2021 నుంచి నేటి వరకు పంచాయతీలో వసూలు చేసిన ఇంటిపన్నులు రూ.2లక్షలకు పైగా స్వాహా చేశారన్నారు. ఈ విషయంపై ఎంపీవో, ఎంపీడీవోలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కల్యాణలక్ష్మి, కోర్టు జమానత్‌ల సమయంలో ఇంటి పన్నుల వసూళ్లతో ఒక్కొక్కరి వద్ద రూ.500 అక్రమంగా వసూలు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే పంచాయతీ కార్యదర్శి అవినీతిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఇస్లావత్ తండా(ఎం) సర్పంచ్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, జనవరి 27: మండలంలోని ఇస్లావత్ తండా (ఎం) సర్పంచ్ ఇస్లావత్ నరేశ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు నెలలక్రితం గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించి రూ.49వేలను నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా, ఉప సర్పంచ్ సంతకం లేకుండా డ్రా చేశాడు. విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ ఈ రంగమ్మ గతేడాది నవంబర్ 20న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పంచాయతీ అధికారి జీపీలో విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. డబ్బులను డ్రా చేసినట్లు తేలడంతో సర్పంచ్ నరేశ్‌ను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కురవి, జనవరి 27: రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ మండలం మాధవాపురం నుంచి ప్యాసింజర్లతో ఆటో కురవి గుడిసెంటర్ మీదుగా మహబూబాబాద్‌కు వెళ్తున్నది. గ్యాస్ ఏజెన్సీ దాటగానే హైవే ఎక్కే సమయంలో మహబూబాబాద్ నుంచి మరిపెడకు వెళ్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న మాదవాపురానికి చెందిన ఆర్ వెంకన్న, బీ రమేశ్, ఉపేంద్ర, మహేంద్రకు తీవ్ర గాయాలు కాగా, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని మానుకోట ఏరియా దవాఖానకు తరలించారు.

విద్యారంగ పటిష్టతకు అధిక నిధులు కేటాయించాలి

కురవి, జనవరి 27: విద్యారంగ పటిష్టతకు బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. శనివారం మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ జమ చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

'పరీక్షాపే చర్చ'కు ఏకలవ్య విద్యార్థినులు

అక్షయ మహేశ్వరి గోవర్ధని

కురవి, జనవరి 27: ఈనెల 29న ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పరీక్షా పే కార్యక్రమానికి మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంతోష్ శనివారం తెలిపారు. తొమ్మిదో తరగతి చదువుతున్న అక్షయ, ఇంటర్ బైపీసీ విద్యార్థినులు మహేశ్వరి, గోవర్ధని ఎంపికయ్యారు. రాష్ట్రంలోని 23 ఏకలవ్య రెసిడెన్షియల్ మోడల్ పాఠశాల నుంచి 10మంది ఎంపికకాగా, కురవి ఏకలవ్య పాఠశాల, కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు ఎంపికయ్యారని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈఎంఆర్ఎస్ సెక్రటరీ నవీన్ నికోలస్, డిప్యూటీ సెక్రటరీ చంద్రశేఖర్ విద్యార్థినులు, అధ్యాపకులను అభినందించారు.

పంటల సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 27: 2023-24 సంవత్సర యాసంగిలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులతో నమోదు చేయించుకోవాలని ఏవో తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఈదులపూసపల్లిలో ఏఈవోలు యాప్ ద్వారా నమోదు చేసిన క్రాప్ బుకింగ్ వివరాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా తమ సర్వే నంబర్ల వారీగా పంటల సాగు వివరాలు నమోదు చేయించాలని సూచించారు.

110 టాక్టర్ల ఇసుక సీజ్

వేలంతో రూ.1.76 లక్షలు..

నర్సింహులపేట, జనవరి 27 : మండలంలోని వివిధ గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు సీజ్ చేసినట్లు తహసీల్దార్ వివేక్ తెలిపారు. శనివారం మండలంలోని కొమ్ములవంచలో 10, జయపురంలో 70, నర్సింహులపేటలో 20 ట్రిప్పుల ఇసుక డంపులు అక్రమంగా నిల్వ చేసిన సమాచారం మేరకు.. దాడులు నిర్వహించి, సీజ్ చేసినట్లు వివరించారు. కాగా, డంపులను వేలం వేయగా, మొత్తం రూ. 1.76 వేలకు దక్కించుకున్నారు. ఎస్సై సతీశ్, ఆర్ఐ సైదులు, సిబ్బంది ఉన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

కేసముద్రం, జనవరి 27: సత్యసాయి సేవా ట్రస్టు వరంగల్ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌కు రూ.13వేల విలువగల క్రీడా సామగ్రిని, రూ.3 వేల విలువైన కథల పుస్తకాలను శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టు శ్రీనివాస్, హెచ్‌ఎం రాజు, ట్రస్టు సభ్యులు బ్రహ్మదేవర లలిత, భూసాని మధులిక, పల్లెర్ల చైతన్య, శ్రీలక్ష్మి, ప్రసన్న, మాధవి, ఉపాధ్యాయుడు యాదగిరి పాల్గొన్నారు.

విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

నెల్లికుదురు: వనసంరక్షణ సేవాసమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు బీ ఉప్పలయ్య మండలంలోని నర్సింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థులకు రూ.15 వేల విలువ కలిగిన తెలుగు, హిందీ, ఇంగ్లిష్ సబ్జెక్టుల డిక్షనరీలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం ఎం హరినాథ్‌బాబు మాట్లాడారు. విద్యార్థులక